


# విత్తనం మొలకెత్తింది

పి.యమ్.బాబూరావు

వరదయ్యకు నిద్ర రావడం లేదు. పొలంలో నారుమడి కోసం విత్తనాలు జల్లాడు. తగిన వర్షం లేక విత్తనాలు మొలకెత్తలేదు.

క్రితం సంవత్సరం వర్షాలు సరిగ్గా లేక సగం పంట మధ్యలో ఎండిపోయింది. ఎప్పుడూ ఇరవై బస్తాలు పండే ఎకరం పొలంలో అయిదు బస్తాల వడ్లు పండాయి. మోటారుతో నీరు పంపు చెయ్యాలంటే బోరులో నీళ్లు లేవు. పండిన వరి తేమగా వుండడం వల్ల ఫుడ్ కార్పొరేషన్ వాళ్లు మద్దతు ధర కాకుండా కొంచెం ధర తగ్గించి వడ్లు కొన్నారు. క్రిందటేడు తీర్చవలసిన కోపరేటివ్ బ్యాంకు లోను తీర్చ లేదు. అంతా వడ్డీ కలిపితే మోపెడవుతుంది. బ్యాంకువాళ్లు గొడవ చేశారు. పదివేలు ఇవ్వవలసిన తను కొంచెం డబ్బు కట్టి ఎట్లాగో మిగతాది రెండు నెలల్లో కడతానని చెప్పి పంపాడు బ్యాంకు వాళ్లను.

క్రితం సంవత్సరం డబ్బు చాలక వడ్డీ వ్యాపారి దగ్గర అయిదువేలు వడ్డీకి తీసుకున్నాడు. తన స్వంత పొలం కాకుండా నాలుగు ఎకరాల పొలం కౌలుకింద తీసుకున్నాడు. ఉన్న వరిబస్తాలు అమ్మి కొంత వడ్డీ వ్యాపారికి కట్టాడు. కౌలు పొలం నాలుగెకరాలకు వడ్లు ముప్పై బస్తాలు పండాయి. పండిన వరి బస్తాలన్నీ కౌలుకు ఇచ్చిన రైతు తీసుకువెళ్ళాడు. వరదయ్య రోజూ కూలీకి వెళ్లే

వాడు. ఆ వచ్చిన డబ్బుతో ఇంట్లో గడిచేది. క్రిందటేడు మినుము రెండవ పంట పురుగు పడితే క్రిమిసంహారక మందులు కొట్టాడు. పొలంలో వేసిన ఎరువులకు ఇంకా డబ్బు కట్టలేదు. బతిమిలాడి వెయ్యి రూపాయలు అప్పుచేసి క్రిమిసంహారక మందులు కొన్నాడు. ఎట్లాగో రెండవ పంట మినుము ఒకమాదిరిగా పండింది. తన పొలంలో రెండు బస్తాలు అయినాయి. కౌలు పొలంలో పది బస్తాలు మినుము పండింది. మినుములు అమ్మేసి వడ్డీవ్యాపారి కొంత అప్పు తీర్చాడు. కాదు కూడదు అంటూ వడ్డీ వ్యాపారి గొడవ చేశాడు. ఇవన్నీ కాక, ట్రాక్టర్ వాడికి భూమి దున్నటానికీ, వడ్లు నలగించటానికీ అయిన అప్పు తీర్చలేదు. రోజువారీ కూలీలకు రెండు వేలు ఖర్చయింది. తన చిన్నతనంలో వడ్లు గొడ్లతో తొక్కించేవాళ్లు. ఇప్పుడు ప్రతి దానికి ట్రాక్టరు కావాలి. దానివల్ల ఖర్చు ఎక్కువయిపోయింది.

ఈ సంవత్సరం ముందు వర్షాలు బాగా పడ్డాయని తను నారు మడి చేశాడు. కాని తర్వాత వర్షాలు రాలేదు. అందువల్ల విత్తనాలు మొలకెత్తలేదు. బోరులో చూస్తే నీళ్లు లేవు. ఏమి చెయ్యటానికీ వరదయ్యకు తోచలేదు. ఎరువులు అమ్మిన వ్యాపారి, వడ్డీ వ్యాపారి నాలుగు రోజుల్లో ఇంటికి వస్తామని కబురు పంపారు.

* * *

వరదయ్యకు పిల్లలు ముగ్గురు. పెద్దకొడుకు రవి బియ్యే చదువుతున్నాడు. కూతురు రమ ఇంటరు చేసింది. రెండవ కొడుకు రఘు ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు.

వరదయ్యకో ఆలోచన వచ్చింది. పెద్దకొడుకుని ఇటుకల బట్టీలో పెట్టాలని. కానీ కొడుకు తాను చదువుకుంటానని గొడవ చెయ్యటం వల్ల ఏమీ చెయ్యలేక వూరుకున్నాడు.

వరదయ్యకు చదువు లేదు. కానీ డబ్బు లెక్కపెట్టడం మాత్రం తెలుసు. పిల్లలు పైకి వస్తే తనకు హాయి అనుకున్నాడు.

* * *

వరదయ్యకు వడ్డీ వ్యాపారి, ఎరువులవాడు, ట్రాక్టరు దున్నిన వాడు వస్తున్నట్లు కబురు అందింది. ఏమి చెయ్యటానికీ తోచలేదు. పడుకున్న వరదయ్య లేచి పెళ్లాం మల్లమ్మను లేపి కొంచెం దూరం తీసుకెళ్లాడు.

''మనం ఇద్దరం చచ్చిపోతే గవర్నమెంటు వాళ్లు రెండు లక్షలు మన పిల్లలకు ఇస్తారు. గవర్నమెంటు వాళ్లు ఇల్లు కూడా ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి ఇస్తారని పేపరులో వచ్చింది'' అన్నాడు వరదయ్య.

మల్లమ్మ అంది ''మనం ఎందుకు చావాలి?'' అని.

''అప్పులు తీర్చాలంటే చాలా డబ్బు కావాలి'' అన్నాడు వరదయ్య.

''ఇప్పుడు కొంచెం డబ్బు కట్టి మిగతాది తర్వాత యిస్తానని

◄



## బ్రేవో...బేబో...

తారాలోకం చాలా చంచలమైంది. ఏరోజు ఎవరికి అందలం కడుతుందో ఎవరికీ తెలీదు. కరీనా గురించి రెండువారాల క్రితం రాస్తూ వయసు అనే బంగారు తేరు మీద ఊరేగుతున్న రాకుమారిగా ఆమెను వర్ణించాం. మామాట అక్షరాల నిజమైంది. హారీ బవేజా తన కుమారుడిని హీరోగా పరిచయం చేస్తూ తీస్తూన్న 'కయామత్' సినిమాకు కరీనాను కథానాయకిగా తీసుకున్నాడు. ఈ సినిమాకు ఆమెకు లభిస్తున్న పారితోషికం అక్షరాలా రెండున్నర కోట్లు. మొన్న మొన్నటిదాకా ఈ పిల్ల పారితోషికం కోటీ పాతిక లక్షలు. ఒక్కసారిగా రెట్టింపు అయిపోయింది. బిగ్ 'బి' తన 'బాగ్‌బన్' సినిమాకు తీసుకున్న పారితోషికం బేబో పరిశ్రమకు వచ్చిన ఐదేళ్లకే తీసుకుంటోంది. బ్రేవో...బేబో...

చెప్పు'' అంది మల్లమ్మ

''వాళ్లు వినరు. మనం చనిపోతే మన పిల్లలకు రెండు లక్షలు ఇస్తామని గవర్నమెంటు వారు చెబుతున్నారు. దానితోపాటు ఇల్లు కూడా ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబానికి ఇస్తామని చెబుతున్నారు. ఆ డబ్బుతో మన పిల్లలు అప్పులు తీర్చి హాయిగా వుంటారు'' అన్నాడు వరదయ్య.

''మనం అట్లా వదిలేస్తే పిల్లలు అనాధలైపోతారు''

''మనం డబ్బు ఇవ్వకుండా వుంటే అప్పులు ఇచ్చినవాళ్ళు మన పరువు తీస్తారు. అందరిలో మనం తలెత్తుకు తిరగలేము. నువ్వేమంటావు?'' అన్నాడు వరదయ్య.

''అవును. మనం అంత భయపడవలసిన అవసరమేమిటి?'' అడిగింది మల్లమ్మ.

''ఇప్పుడు గవర్నమెంటు వారు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రెండు లక్షలు కాకుండా ఇల్లు కూడా ఇస్తామని అంటున్నారు. మనం ఎంతకాలం సంపాదిస్తే అంత కుదవెయ్యగలం చెప్పు'' అన్నాడు వరదయ్య.

మళ్లీ వరదయ్య అన్నాడు. ''నా మాట విను. నేను చచ్చిపోతాను. నువ్వుండి పిల్లలను చూసుకో''

''చస్తే ఇద్దరం చద్దాం'' అంది మల్లమ్మ.

''ఈరోజు పొన్నూరు వెళ్లి పురుగుల మందు కొని తెస్తాను. రాత్రికి తాగి చద్దాం'' అన్నాడు వరదయ్య.

* * *

వరదయ్య పొన్నూరు బయలుదేరి వెళ్ళాడు. అన్ని షాపులలోను అడిగాడు పురుగుల మందు కోసం. తనవంక ఎగాదిగా చూసి ఎవ్వరు అమ్మడం లేదు. పొద్దున బయలుదేరేముందు తన స్వగ్రామం మన్నవలో అడిగాడు. అందరూ లేదు లేదు అన్నారు.

ఇంతలో వడ్డీ వ్యాపారి దగ్గర పనిచేసే మనిషి కనిపించాడు వరదయ్యకు. ''రెండు రోజుల్లో మీ యింటికి వస్తాము. అప్పు తీర్చాల్సిందే'' అన్నాడు.

ఏమి సమాధానం చెప్పకుండా వరదయ్య కదిలిపోయాడు. అతను వెళ్లిపోయాడు.

పురుగుల మందు దొరకలేదు ఎట్లా అనుకున్నాడు. పోనీ గుంటూరు పోతే దొరుకుతుందేమో అనుకున్నాడు. పోవాలంటే అతని జేబులో డబ్బు లేదు. తన వూరువాళ్లు కనిపిస్తే డబ్బు అడుగుదాం అనుకున్నాడు. ఎవరూ కనిపించలేదు. అప్పటికే రాత్రి తొమ్మిదయింది. ఏమి చెయ్యలేక ఇంటికి వచ్చేశాడు.

అప్పులు ఇచ్చిన వాళ్లు వస్తే ఏమి సమాధానం చెప్పాలో అతనికి తోచటం లేదు.

ఇంటికి వచ్చి అన్నం తిన్నాడు. నెమ్మదిగా అడిగింది మల్లమ్మ. ''మందు తెచ్చావా'' అని.

''పొన్నూరులో ఎవరూ అమ్మడం లేదు'' అన్నాడు వరదయ్య.

''వడ్డీ వ్యాపారి వస్తే ఏం చెబుతావు?''

''అంతా దేవుడి దయ'' అని పడుకున్నాడు వరదయ్య.

* * *

పొద్దున లేచిన వరదయ్య భయపడుతూ ఇంట్లో కూర్చున్నాడు. వడ్డీ వ్యాపారి ఎరువుల షాపువాడు వస్తే ఏమి సమాధానం చెప్పాలో తెలియలేదు. మధ్యాహ్నం అయింది. రాత్రి అయింది. ఆశ్చర్యం. అప్పులు ఇచ్చిన వాళ్లెవరూ ఇంటికి రాలేదు. వరదయ్యకు ఏమీ తోచడం లేదు. మరుసటిరోజు చూశాడు. వారం రోజులు అయినా అప్పుల వాళ్లెవరూ ఇంటికి రాలేదు. వరదయ్య ఆశ్చర్యపోయాడు. తాను రెండు రోజులు ఆగి రమ్మంటే ముందురోజే వచ్చి గొడవ చేసే వాళ్లు ఎందుకు రాలేదో అతనికి తెలియడంలేదు. అతనికి కొంచెం ధైర్యం వచ్చింది.

అప్పులు ఇచ్చినవాళ్లు రానీ చూద్దాం అనుకున్నాడు.

* * *

వర్షం బాగా కురిసింది. బళ్లీ డబ్బుపెట్టి విత్తనాలు కొన్నాడు. ఈసారి వర్షం మరీ ఎక్కువయింది. వరదయ్య పొలంలో నారుమడి తయారయింది.

ఆరోజు అగ్రికల్చర్ ఆఫీసర్ వచ్చాడు వూళ్లోకి. అందరి రైతులకు కొత్తరకం విత్తనాలు అమ్ముతున్నట్లు చెప్పాడు. ఈరకం విత్తనాలు వాడితే వరి బాగా పండుతుందని వూళ్లో సభపెట్టి రైతులకు తెలియజేశాడు. తన కౌలు పొలంలో విత్తనాలు వాడి చూడాలనుకున్నాడు వరదయ్య.

మళ్ళీ ఇప్పుడు ఎరువులకోసం ఎవరిని అడగాలని తపనపడ్డాడు. అతనికి ఎక్కడలేని ధైర్యం వచ్చింది. ఎరువుల షాపు యజమానిని కలిసి తను క్రితం సంవత్సరం బాకీ తీర్చనందుకు తన గోడు చెప్పుకున్నాడు. ఈతడవ పంట రాగానే పూర్తి బాకీ తీర్చుతానని చెప్పాడు వరదయ్య. కొంచెం నసిగి ఎరువులు ఇచ్చాడు ఎరువుల షాపు యజమాని. వడ్డీ వ్యాపారి దగ్గరకెళ్లి ఈతడవ పంట రాగానే అప్పు తీరుస్తానని చెప్పి రెండు వేలు అప్పుగా తీసుకున్నాడు.

మళ్ళీ పెద్ద వర్షం కురిసింది. వరదయ్య కష్టపడి పొలంలో నీళ్లు నిలవకుండా జాగ్రత్త పడ్డాడు. ఎలాగైతేనేం పంట బాగా పండింది. తన ఎకరం పొలంలో ఇరవై బస్తాలు పండాయి. కౌలు పొలంలో కూడా బాగానే పండింది. కౌలుకు ఇవ్వవలసిన బస్తాలు ఇచ్చిన తరువాత వరదయ్యకు ఇరవై బస్తాలు వడ్లు మిగిలాయి.

అప్పులు ఇచ్చినవాళ్లకు వడ్లు అమ్మి ఇవ్వాలనుకున్నాడు. వెంటనే వడ్లను అమ్మేశాడు. డబ్బు వున్నా ఎవరికీ డబ్బు ఇవ్వలేదు. తర్వాత మినుము బాగానే పండింది. వరదయ్య సంతోషం అంతా ఇంతా కాదు. అవీ కూడా అమ్మేశాడు. డబ్బు ఇంట్లోనే పెట్టుకుని వున్నాడు. అప్పులు తర్వాత తీరుద్దాంలే అనుకున్నాడు.

ఈసారి ఎరువులిచ్చిన షాపువాడు, వడ్డీ వ్యాపారి ఇద్దరూ వచ్చారు డబ్బు కట్టమని.

వడ్డీవ్యాపారి 'అయ్యా నీ పొలం బాగా పండిందని విన్నాను. నాకు అప్పు తీర్చండి' అన్నాడు.

ఇక ఎరువులిచ్చిన వీరాస్వామి 'ఈ సంవత్సరమైనా ఎరువులిచ్చినందుకు డబ్బులీయండి' అన్నాడు.

సరేనని వరదయ్య రెండు బాకీలు పూర్తిగా చెల్లించాడు.

పిల్లలను పిలిచి ఈ సంక్రాంతికి బట్టలు కొంటానన్నాడు.

పెద్దకొడుకు 'నాన్నా మాకు బట్టలు వద్దు.


**పూర్తిగా ఆశ్చర్యకరంగా అనుకున్నది నెరవేర్చే అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం**



**మీరు** అనుకోకుండా ఏవైనా ఇబ్బందులలో చిక్కుకున్నా బాధపడవలసిన అవసరం లేదు. వెంటనే మా ఆశ్రమ ఉంగరం పొంది ధరించుట లేదా మీ వద్ద ఉంచుకొనుట ద్వారా ఇది మీరు కోరుకున్న పురుషుడు లేదా స్త్రీ మనసుని మీ వైపు ఆకర్షిస్తుంది. మీరు ఎవరి పేరు ఉచ్చరిస్తారో వారు ఎంతటి కఠిన హృదయం కలిగినవారైనా మీ పాదాల చెంత దాసోహం అంటారు. ఇంకా మీ ఇష్ట ప్రకారం వ్యవహరిస్తూ నడుచుకుంటారు. వ్యాపారంలో లాభం, పరీక్షలలో విజయం, మనసుకు నచ్చిన వివాహం, పుత్రభాగ్యం, లాటరీలో బహుమతులు, ఇంట్లో గొడవలు, అనారోగ్యాలు, అప్పుల సమస్యలు మొదలైన ఇబ్బందుల నుండి విముక్తి, ఆరోగ్యం విషయంలో అనుకూలత, జ్ఞాపకశక్తి అభివృద్ధి, ఉద్యోగంలో ఉన్నత పదవులు, వ్యాజ్యాలలో విజయం, పోగొట్టుకున్న వస్తువులు దొరకుట, ఇంట్లో సుఖ సంతోషాలు, ఇలా మీరు దినదిన ప్రవర్ధమానంగా పురోభివృద్ధి చెందుతూ, అన్ని పనులలో విజయం సాధించేలా చేసి ఈ అద్భుత సిద్ధ ఉంగరం ఇప్పుడు మా ఆశ్రమ విశేషయజ్ఞం సందర్భంగా కొద్ది రోజులు వరకు ఉచితంగా పంపించబడుతున్నది. దీనిని కావాలనుకొనేవారు తమ పేరు, చిరునామా మరియు ఒకటి నుండి తొమ్మిది లోపల ఒక అంకెను మరవకుండా మాకు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాం. మీరు సంప్రదించ వలసిన చిరునామా:

**MANOJ PATHAK (Tantrik) (P)**
Rany Bag Colony, Kamalapur-261302 (Sitapur) (U.P.) TEL

నాకు కాలేజీ ఫీజుకు డబ్బులివ్వండి. తమ్ముడికి పుస్తకాలు, యూనిఫామ్ కొనండి. అంతే మా ఖర్చు'' అన్నాడు.

''ఈ సంవత్సరం ఫరవాలేదు. మీకు కావలసినవి కొంటాను'' అన్నాడు వరదయ్య.

క్రిందటి సంవత్సరం కోపరేటివ్ బ్యాంకు అప్పు తీర్చలేదు. అంతటి ముందు సంవత్సరం బాకీ కూడా అలాగే వుంది. కానీ డబ్బు కట్టాలంటే మనసు ఒప్పడం లేదు.

మరుసటిరోజు బ్యాంకువాళ్లు వచ్చి డబ్బు కట్టమన్నారు. వేరే మార్గంలేక అప్పు తీర్చాడు.

ఇప్పుడు వరదయ్యకు కొంత భారం తప్పింది. పిల్లలను ఇంట్లో వుంచి తనూ, తన భార్య పని

**''ఇది రెండేళ్ల క్రిందటి మాట నాన్నా! మన నాలుగు ఇళ్ల అవతల సీతయ్యగారు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం మనందరికీ తెలుసు. తర్వాత మీరు రాత్రిపూట అమ్మతో మాట్లాడటం విన్నాను. అదేరోజు పొన్నూరులో కాలేజీ ఎగ్గొట్టి మీ ఫోటోని పురుగుల మందు అమ్మే అన్ని షాపుల్లో ఇచ్చి ఇది మా నాన్న ఫోటో. ఆయన ఒకవేళ పురుగుల మందు అడిగితే ఇవ్వవద్దని చెప్పాను. ఒకవేళ మీరు అమ్మితే ఆయన చావుకు మీరే బాధ్యులని చెప్పి భయపెట్టి మీకు ఆరోజు ఆ మందు అమ్మకుండా చేశాను'' అన్నాడు రవి.**

కోసం మహబూబ్‌నగర్ వెళ్లారు. అక్కడ రెండు నెలలు కూలీ పని చేసి రెండువేల రూపాయలు మిగుల్చుకొచ్చారు.

* * *

తర్వాత సంవత్సరం కొడుకు ద్వారా మేలు రకం వరి విత్తనాలు కొన్నాడు.

వర్షాలు బాగానే పడ్డాయి. వర్షం బాగా వుండటాన నారుమడి తొందరగా తయారైంది. ఈతడవ తేలిగ్గా నాటు వేయగలిగాడు. ఎరువుల వ్యాపారి కొంచెం నసుగుతూనే ఎరువులు ఇచ్చాడు. వడ్డీ వ్యాపారి దగ్గర అయిదు వేలు అప్పు తీసుకున్నాడు వరదయ్య.

వరి కోసిన తర్వాత వర్షాలు వచ్చాయి. కొంత పంట నీళ్లలో మునిగింది. కౌలు తీసుకున్న పొలంలో పంట తడిసినా పర్వాలేదనిపించింది. మొత్తంమీద అయిదారు బస్తాల వడ్లు తక్కువైనాయి.

వరదయ్య ఇప్పుడు ఎవరికీ భయపడడం లేదు. ఎక్కడలేని ధైర్యం వచ్చింది. ఒక పని కాకపోతే వేరే మార్గం ఆలోచించాలి అని తెలుసుకున్నాడు. తను భయపడి చద్దాం అనుకున్నాడు. చిన్న విషయంకోసం తను చనిపోవాలనుకున్నాడు. తన మీద తనకే అసహ్యం వేసింది. తను ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు?

వరదయ్య మినుము పంటపైనా పురుగు పట్టాయి. పురుగులు చంపే మందు కొనటానికి పొన్నూరు వెళ్లాడు.

షాపు అతను 'అయ్యా మీ అబ్బాయి బాగున్నాడా' అని అడిగాడు.

'మా అబ్బాయి మీకెలా తెలుసు' అనడిగాడు వరదయ్య.

''క్రితం సంవత్సరం మీ అబ్బాయి మా షాపులో పురుగులు చంపడానికి మందు కొనుక్కుని వెళ్లాడు. అంతకుముందు సంవత్సరం వచ్చి మమ్మల్ని బెదిరించి వెళ్లాడు'' అన్నాడు షాపువాడు.

''మిమ్మల్ని ఎందుకు బెదిరించాడు నా కొడుకు'' అడిగాడు వరదయ్య.

''రెండేళ్ల క్రిందట మా షాపుకు వచ్చి నీ ఫోటో ఇచ్చి ఇది మా నాన్న ఫోటో. ఆయన ఆత్మహత్య చేసుకోవాలని చూస్తున్నాడు. ఆయన వచ్చి పురుగుల మందు అడిగితే అమ్మవద్దని చెప్పిపోయాడు. ఒకవేళ మీరు అమ్మితే మా నాన్న చావుకు మీదే బాధ్యతని, పోలీసులకు ముందు చెప్తానని మమ్మల్ని బెదిరించి వెళ్లాడు''. అన్నాడు షాపువాడు.

వరదయ్య ఆశ్చర్యపోయాడు. 'ఇది నిజమేనా' అని అడిగాడు. వరదయ్యకు తెలిసివచ్చింది తను చావాలనుకొంటే తనను కొడుకు కాపాడాడు అని.

''మీవాడు పొన్నూరులో వున్న అన్ని షాపుల వాళ్లకు నీ ఫోటో ఇచ్చి పురుగుల మందు నువ్వు వచ్చి అడిగితే అమ్మవద్దని బెదిరించి వెళ్లాడు'' అని షాపు యజమాని చెప్పాడు.

వరదయ్యకు నోట మాట రాలేదు.

''ఇప్పుడు నీకు క్రిమిసంహారక మందు అమ్మాలంటే భయమేస్తున్నది'' అన్నాడు షాపువాడు.

''లేదు... లేదు... నేను ఇప్పుడు పురుగులకు మందు కొట్టడానికే'' అన్నాడు వరదయ్య.

పైకి క్రిందకు చూసి ''మీ అబ్బాయిని పంపు పురుగుల మందు ఇస్తాను'' అన్నాడు షాపు యజమాని.

వరదయ్యకు తన కొడుకు ఇంత పని చేశాడంటే నమ్మబుద్ధి కాలేదు.

ఇంటికి వచ్చిన వరదయ్యకు కొడుకు మొహం చూడాలంటే భయమేసింది. కొడుకు కూడా ఆరోజు పొన్నూరు వచ్చినట్లు తెలిసింది.

ఇంటికి వచ్చిన పెద్దకొడుకును చూసి అన్నాడు ''నువ్వింత ప్రయోజకుడివి అయ్యావని నాకు తెలీదు''

''ఏం విషయం నాన్నా మీరు అడిగేది'' అన్నాడు కొడుకు రవి.

''పొన్నూరులో అన్ని పురుగుల మందు షాపుల్లో నా ఫోటో ఇచ్చి నాకు మందు అమ్మవద్దని చెప్పావని విన్నాను. ఇది నిజమా?''

''ఇది రెండేళ్ల క్రిందటి మాట నాన్నా! మన నాలుగు ఇళ్ల అవతల సీతయ్యగారు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం మనందరికీ తెలుసు. తర్వాత మీరు రాత్రిపూట అమ్మతో మాట్లాడటం విన్నాను. అదేరోజు పొన్నూరులో కాలేజీ ఎగ్గొట్టి మీ ఫోటోని పురుగుల మందు అమ్మే అన్ని షాపుల్లో ఇచ్చి ఇది మా నాన్న ఫోటో. ఆయన ఒకవేళ పురుగుల మందు అడిగితే ఇవ్వవద్దని చెప్పాను. ఒకవేళ మీరు అమ్మితే ఆయన చావుకు మీరే బాధ్యులని చెప్పి భయపెట్టి మీకు ఆరోజు ఆ మందు అమ్మకుండా చేశాను'' అన్నాడు రవి.

వరదయ్య కొడుకు వంక చూసి ''నేను అంతలా ఆలోచించలేదు. మేము చనిపోతే మీకు గవర్నమెంటు వాళ్ళు డబ్బు ఇస్తారని, ఇల్లు కట్టిస్తారని అలా చెయ్యాలనుకున్నాను. నన్ను క్షమించు రవీ!'' అన్నాడు.

''నాన్నా! మీరు లేనప్పుడు మాకెందుకు ఆ డబ్బు. మాకు డబ్బు ముఖ్యం కాదు – మీరూ అమ్మా కావాలి. మమ్మల్ని అనాథలు చేసి మీరు చనిపోవాలనుకున్నారా?'' అన్నాడు రవి.

''మనం రైతుల్లో పేద రైతులం. డబ్బుకు ఆశపడి అలా చెయ్యాలనుకున్నాను'' అన్నాడు వరదయ్య.

''నేను రెండు రోజులు పొన్నూరు, మన్నవలో వున్న అన్ని షాపుల్లో మీ ఫోటో ఇచ్చి పురుగుల మందు అమ్మకుండా చేశాను. అప్పులు ఇచ్చిన వాళ్లను కూడా బెదిరించాను. ఇదంతా నేను చేసింది మిమ్మల్ని రక్షించుకోవడానికే నాన్నా!'' అన్నాడు రవి.

''మరి ఈ సంగతి నాకెందుకు చెప్పలేదు'' అడిగాడు వరదయ్య.

''మీ మనసు బాధపడుతుందని చెప్పలేదు. ఇంకా వడ్డీవ్యాపారికీ, ఎరువులు అమ్మిన షాపువాడికి మీరు ఆత్మహత్య చేసుకోవాలని చూస్తున్నారని చెప్పాను. ఒకవేళ మీరు ఇంటికి వచ్చి గొడవ చేస్తే మా నాన్న ఆత్మహత్య చేసుకుంటే దానికి మీరే బాధ్యులని పోలీసులకు చెబుతానని వాళ్లను బెదిరించాను. వాళ్లకు తప్పకుండా డబ్బు నాలుగయిదు నెలల్లో నేను ఇప్పిస్తానని మాట ఇచ్చాను''.

''డబ్బు వచ్చిన తర్వాత కూడా మీరు ఇంట్లో కూర్చుని అప్పుల వాళ్లకు కట్టకుండా వుంటే, నేను వాళ్లకు వచ్చి డబ్బు తీసుకోమని చెప్పాను'' అన్నాడు కొడుకు రవి.

వరదయ్య ఆశ్చర్యపోయాడు.

మళ్లీ కొడుకు రవి అన్నాడు ''నాన్నా! మీరు ఆత్మహత్య చేసుకుంటే వచ్చే డబ్బు మాకు అక్కరలేదు. మీరు కష్టపడి సంపాదించిన సొమ్ము కావాలి. ఏదో గవర్నమెంటు వాళ్లు ఇస్తారని మీరు చావటానికి సిద్ధపడ్డారు. చెప్పండి నాన్నా''

''నన్ను క్షమించు రవీ'' అని కొడుకుని కావలించుకున్నాడు వరదయ్య.

ఇప్పుడు వరదయ్య పూర్తిగా మారిపోయాడు. తన కొడుకు వున్నాడనే ధైర్యం అతనిని ముందుకు నడిపించింది.

★